# పెన్ పవర్

CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 116 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 1 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :116 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 1 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur















# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 116 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు గురువారం 1 జనవరి 2026 వెల : 1/-రూ ॥


VOLUME :1 ISSUE :116 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE THU 1 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## 2026 సంవత్సరానికి అట్టహాసంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్...

# వెలిగిపోయిన స్కై టవర్

- మొదటగా 2026కి స్వాగతం పలికిన పసిఫిక్ దేశాలు
- న్యూజిలాండ్ ఆక్లాండ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- వర్షం కురుస్తున్నా స్కై టవర్ నుంచి బాణసంచా కాల్పులు
- అందరికంటే ముందు కొత్త ఏడాదిని చూసిన కిరిబాటి దీవి
- న్యూజిలాండ్ నార్త్ ఐలాండ్‌లో పలుచోట్ల రద్దయిన వేడుకలు



వివరాలు 7లో..

## ఆలయాల్లో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

### ఆ మూడు ఘటనలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివరణ



- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులకు దిశానిర్దేశం
- ద్రాక్షారామం శివలింగం ధ్వంసం కేసులో నిందితుడి అరెస్ట్
- నంద్యాల ఆలయంలో వెండి వస్తువుల మాయంపై విచారణాధికారి నియామకం
- సింహాచలంలో భక్తుడి పట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై ఎఫ్ఐఆర్

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని దేవాలయాల్లో ఎలాంటి అక్రమాలు, అపచారాలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఆలయాల పవిత్రతకు భంగం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా, వారు ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇటీవల రాష్ట్రంలోని ద్రాక్షారామం,

వివరాలు 7లో..



## లోకేశ్ మార్క్

### విద్య, ఐటీ, నైపుణ్యంలో ఏపీ దూకుడు

- రికార్డు సమయంలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ పూర్తి
- అమరావతిలో క్వాంటం వ్యాలీ, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు
- రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్న ఐటీ శాఖ
- 4 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, 1.45 లక్షల మందికి ఉద్యోగాలు
- విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు.. కేంద్రం ప్రశంసలు
- అంతర్జాతీయంగా ఏపీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు

వివరాలు 7లో..

# “ఏ ఫర్ ఆంధ్రా”...

## ‘మనీకంట్రోల్‘ ఇదే చెబుతోంది

- మనీకంట్రోల్ 2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్ విడుదల
- ఏ-జడ్ లిస్ట్‌లో ‘ఏ‘ ఫర్ ఆంధ్రా అంటూ ఏపీకి ప్రత్యేక గుర్తింపు
- ఇండియాస్ న్యూ టెక్ డార్లింగ్ ఏపీనే అన్న మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి ఇది నిదర్శనమని ట్వీట్



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్ర సాంకేతిక ప్రగతిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ ఆర్థిక వార్తా సంస్థ మనీకంట్రోల్ విడుదల చేసిన ‘2025 టెక్ అండ్ స్టార్టప్ గైడ్‘లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కిన ప్రత్యేక గుర్తింపును ఆయన సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు.

2025 సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మనీకంట్రోల్ సంస్థ ఈ ఏడాది దేశంలోని టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో చోటుచేసుకున్న పరిణామాలపై ‘ఏ టు జడ్‘ (ూూ-్గ) పేరుతో ఒక ప్రత్యేక నివేదికను రూపొందించింది. ఇందులో ఇంగ్లీష్ అక్షరమాల ప్రకారం ఒక్కో అక్షరానికి ఒక్కో ట్రెండ్‌ను లేదా అంశాన్ని జోడించారు. ఈ జాబితా ‘ఏ‘ (ూ) అక్షరంతో మొదలవ్వగా.. దానికి ‘ఏ ఫర్ ఆంధ్రా‘ (ూ టశీతీ ూాఅఒష్రతీఖు) అని నామకరణం చేయడం విశేషం.

దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. “2025 ఏ టు జడ్ జాబితా ఆంధ్రా పేరుతో మొదలైంది. భారతదేశపు నూతన టెక్ డార్లింగ్‌గా (×అఒఖు‘ం అవష్ వఎష్ట ఖుతీశ్రీఅఅస్త్ర) ఆంధ్రా అవతరించింది. భవిష్యత్తును నడిపించే శక్తిగా రాష్ట్రం ఎదుగుతోంది“ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మారుతున్న టెక్నాలజీ ముఖచిత్రానికి, పెరుగుతున్న స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.

దేశీయ టెక్నాలజీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కీలక శక్తిగా మారుతోందని, పెట్టుబడులకు, ఆవిష్కరణలకు రాష్ట్రం కేంద్ర బిందువుగా నిలుస్తోందని మనీకంట్రోల్ కథనం పేర్కొన్నట్లు సమాచారం. ఈ గుర్తింపు పట్ల ఐటీ వర్గాల నుంచి కూడా సానుకూల స్పందన వస్తోంది.

## ప్రపంచంలోనే అందరికంటే ముందుగా 2026కు స్వాగతం పలికిన కిరిబాటి

- కిరిబాటిలో గ్రాండ్‌గా 2026కు వెల్కమ్
- పసిఫిక్ దేశమైన కిరిబాటిలో మొదలైన న్యూ ఇయర్ వేడుకలు
- కిరితిమతి దీవికే క్రిస్మస్ ఐలాండ్ అని పేరు
- కిరితిమతిలో అడుగుపెట్టిన 2026




వివరాలు 7లో..




ఈ కొత్త సంవత్సరం మీ కలలన్నింటినీ నిజం చేయాలని కోరుకుంటూ... మీకు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2026

Happy New Year 2026

### ఒకే లాంచర్ నుంచి రెండు ‘ప్రళయ్‘ క్షిపణులు...

## ప్రయోగం విజయవంతం

- భారత్ అమ్ములపొదిలో మరో అస్త్రం ‘ప్రళయ్‘
- వరుసగా రెండు మిస్సైల్స్ పరీక్ష విజయవంతం
- 150 నుంచి 500 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించే సత్తా
- డీఆర్డీవో శాస్త్రవేత్తలను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- త్వరలోనే సైన్యంలో చేరనున్న ప్రళయ్ క్షిపణులు



వివరాలు 7లో..



## 2025లో ఏసీబీ దూకుడు

## 199 కేసులు, 273 మంది అరెస్ట్

- 2025లో తెలంగాణ ఏసీబీ 199 అవినీతి కేసులు నమోదు
- మొత్తం 273 మంది అరెస్ట్, వీరిలో 176 మంది ప్రభుత్వ ఉద్యోగులు
- అక్రమాస్తుల కేసుల్లో రూ. 96.13 కోట్ల విలువైన ఆస్తుల గుర్తింపు
- ఫిర్యాదుల కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత వ్యవస్థను ప్రారంభించిన ఏసీబీ
- ఏడాది మొత్తం మీద 157 ట్రాప్ కేసులు నమోదు


వివరాలు 7లో..

## ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరించండి

- ఉక్రెయిన్‌పై కీలక నిర్ణయం తీసుకున్న పుతిన్
- భద్రతా బఫర్ జోన్ విస్తరించే దిశగా ఆదేశాలుమ
- ముందుకు సాగుతున్న రష్యా బలగాలు

పెన్ పవర్ డెస్క్:కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీ దాడులు చేస్తున్న రష్యా... తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్ కు చెందిన మరింత భూభాగాన్ని ఆక్రమించుకునే దిశగా అడుగులు వేస్తోంది.

వివరాలు 7లో..



# ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ..

### శ్రీకాకుళంలో 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత

- నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లు విడుదల
- శ్రీకాకుళం జిల్లాలో 9 మందికి రూ.18 లక్షల బకాయిలు అందజేసిన మంత్రి అచ్చెన్న
- పింఛనుదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఇవాళ పండుగ వాతావరణంలో జరిగింది. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన జరిగే ఈ కార్యక్రమం.. రేపు (జనవరి 1వ తేదీ) సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే వాలంటీర్లు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నగదు పంపిణీ చేయగా, మధ్యాహ్నం 12 గంటల సమయానికి రికార్డు స్థాయిలో 87 శాతం పంపిణీ పూర్తయింది. ఈ నెలలో మొత్తం 63.12 లక్షల మంది లబ్ధిదారుల

వివరాలు 7లో..



# తీర ప్రాంత గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**మత్స్యకార గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి -జెట్టీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం.**

**పునరావాసకాలనీల్లో అన్ని వసతులు కల్పిస్తాం -తీరప్రాంత గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన.**





**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబరు 31:**

మండలంలోని సముద్రతీర ప్రాంత గ్రామాల్లో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని మొండివారిపాలెం, ఆవులవారిపాలెం గ్రామాల్లో మత్స్యకారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం ఆయన పంపిణీ చేశారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే ఇంటూరి పింఛన్ నగదును అందజేశారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల మొత్తాలను ఒకేసారి పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిదని ఆయన పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వంలో ఏడాదికి 250 రూపాయల చొప్పున పెంచుతూ ప్రజలను మోసం చేశారని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ చంద్రబాబు నాయుడు మాత్రం పించన్ల విషయంలో వెనక్కి తగ్గడం లేదన్నారు. పేదల పట్ల, వారి ఆరోగ్యం పట్ల ఆయనకు ఎంతో ప్రేమ ఉందని, వారి కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు నిత్యం ఆలోచిస్తుంటారని ఎమ్మెల్యే తెలిపారు. రామయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామాలైన ఆవులవారిపాలెం, మొండివారిపాలెంలో గత ప్రభుత్వం కనీస సౌకర్యాల గురించి పట్టించుకోలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. తమ ప్రభుత్వంలో రోడ్లు, ఇతర వసతులు కల్పించామని చెప్పారు. నిత్యం చేపలవేటపై ఆధారపడ్డ మత్స్యకారుల కోసం జెట్టీ ఏర్పాటు అవసరం ఉందని అన్నారు. ఇటీవల టెండర్లు కూడా పూర్తికాగా, త్వరలో పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే చెప్పారు. స్మశానం కోసం మూడు ఎకరాల భూమిని కూడా కేటాయించామన్నారు. అలాగే కర్లపాలెం నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కారం చేశామని చెప్పారు. వారికి నష్టపరిహారం పెంచి ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించానని, కర్లపాలెం వాసులు కూటమి ప్రభుత్వం చేసిన మేలును గుర్తించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మత్స్యకార భరోసా పథకం కింద గతంలో 10 వేలు ఇస్తుండగా, కూటమి ప్రభుత్వంలో ఆ మొత్తాన్ని 20 వేలకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించారు. అలాగే రామాయపట్నం నుంచి

తెట్టు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని, కొత్త రోడ్డు నిర్మాణానికి 1.53 కోట్లతో మంజూరు కాగా, త్వరలో పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ముందుగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు ఆవుల శీను, పోలుగంగు హరికృష్ణ, గొల్లపోతు ప్రసాద్, అట్ల కోటయ్య, చేపల రమణయ్య, ఆవుల సుబ్బయ్య, మిరియం మురళి, జడ శ్రీను, గద్దగుంట శ్రీను, పెద్దబాబు, చిత్తారి మల్లికార్జున, మేకల మాల్యాద్రి, కాకు నాగేశ్వరరావు, పాలకీర్తి శంకర్ మరియు సచివాలయ సిబ్బంది మరియు ఇతర వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ ప్రకాశం

## పశ్చిమ ప్రాంత వాసుల వాంఛ నెరవేరింది

**పరిపాలనా సౌలభ్యం,ప్రజలకు మెరుగైన సేవల అందుబాటులోకి ఎమ్మెల్యే ముత్తుముల**



గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 31

కూటమి ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సేవల అందుబాటులోకి తేవడం లక్ష్యంగా పెట్టుకుని బుధవారం నుంచి మార్కాపురాన్ని నూతన జిల్లాగా అధికారికంగా ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో గిద్దలూరు నియోజకవర్గం కూడా మార్కాపురం జిల్లాలో అంతర్భాగంగా చేర్చబడింది. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని గిద్దలూరు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా బోర్డును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ, నూతన జిల్లా ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, సులభంగా అందుతాయని తెలిపారు. భూ సమస్యలు, రెవెన్యూ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో స్థానిక ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. నూతన జిల్లాగా మార్కాపురం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని నూతన జిల్లా ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంఘం జిల్లా అధ్యక్షుడు వైపి రంగయ్య ఉపాధ్యక్షుడు వెంకటరామయ్య, వీఆర్వోలు , తాసిల్దార్ సిబ్బంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వచ్చే... పేరు మారే




**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్**
**పెన్ పవర్ డిసెంబర్ 31**

ప్రజల ఆకాంక్ష తీరింది. మార్కాపురం జిల్లా ఆవిష్కృత మైంది. అది ప్రతిబింబించేలా ప్రభుత్వ కార్యాలయాలపైనా పేరు మారింది. ఆ విషయం ప్రస్ఫుటించేలా రాష్ట్ర సాంఘిక సక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.రాజాబాబు, ఇంచార్జి ఎస్పి వి.హర్ష వర్ధన్ రాజు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్ద లూరు శాసనసభ్యులు ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండ పాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో కార్యాలయా లపై ఉన్న జిల్లా పేరును అధికారులు మార్పించారు. మార్కాపురం తహసిల్దార్ కార్యాలయం, పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లపై ఉన్న ' ప్రకాశం జిల్లా'ను మార్కాపురం జిల్లా'గా మార్చారు.

**పెన్షన్లు పంపిణీ...:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అధికారులు పంపిణీ చేశారు. పట్టణంలోని కోర్టు సెంటర్లో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తో పాటు కలెక్టర్, ఎస్పీ పలువురు శాసనసభ్యులు పాల్గొన్నారు.

# వెండి కవచం తో దర్శనమిచ్చిన వేంకటేశ్వరుడు



**గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 31**

గిద్దలూరు పట్టణంలో ని శరాఫ్ బజార్లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కూడా శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కొనసాగుతూనే ఉన్నాయి. భక్తకోటి తరలి వచ్చి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. బుధవారం శ్రీవారు వెండి కవచం ధరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఆలయంలో స్వామి వారి ఉత్సవమూర్తుల కు, మూలవిరాట్ కు ఆలయ ప్రధాన అర్చకులు తోటపల్లి చంద్రశేఖర శాస్త్రి అలంకారాలు చేస్తారు. ఈయన పండుగ పర్వదినాల్లో ఉత్సవ దేవతామూర్తులకు అలంకారాలు చేయటంలో దిట్ట. శాస్త్రి అలంకారాలు చేస్తే చూడటానికి రెండు కండ్లు చాలవు. చిన్న నాటి నుండి తన తండ్రి తోటపల్లి వెంకట్రామయ్య వద్ద వేదం నేర్చుకుంటునే దేవతా మూర్తులకు అలంకారాలు చేయటం నేర్చుకున్నారు. వేద విద్యతోపాటు అలంకారాలు కుడాచేస్తూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. గిద్దలూరు , పొరుమామిళ్ల, కలసపాడు, బెస్తవారిపేట, కెఎస్ పల్లి తధితరప్రాంతాల ఆలయాలనిర్వహకులు శాస్త్రి ని పిలిపించుకుని అలంకారాలు చేయిస్తారు. ఈ విద్యలో శాస్త్రిది అందేవేసిన చేయి.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జిల్లా ఏర్పాటు-మంత్రి డోలా

**జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా రాజాబాబు బాధ్యతలు స్వీకరణ**

**-పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తా: కలెక్టర్ -శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెడతాం: ఎస్పీ**

**-వెలుగొండను కూడా పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీటిని అందిస్తా: ఎమ్మెల్యే కందుల**



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్**
**పెన్ పవర్ డిసెంబర్ 31**

ఇచ్చిన హామీకి కట్టుబడి అన్ని ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. మార్కాపురం జిల్లా ఏర్పాటే దీనికి నిదర్శనమని అన్నారు. నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం పట్టణ శివారులోని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని భవనములో ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఇన్చార్జి కలెక్టర్ .పి.రాజాబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. జిల్లా ఎస్పీ .వి.హర్షవర్ధన్ రాజు, మారీటైం బోర్డు చైర్మన్ ,దామచర్ల సత్య, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరీక్షన్


బాబు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టరేట్ ను ప్రారంభించడానికి వస్తున్న వీరికి స్థానిక ప్రజలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాలుస్తూ డప్పు వాయిద్యాలతో ఆహ్వానించారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గా రాజాబాబు బాధ్యతలు స్వీకరించి ఈ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. హామీ ఇచ్చిన మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, అదేవిధంగా వెలుగొండను కూడా పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీటిని అందిస్తామని స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన జిల్లా ఏర్పడటం వలన అన్ని శాఖల ఉన్నతాధికారులతో పాటు ఎస్పీ, కలెక్టర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టుతో పాటు ఇప్పటికే ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు అడుగులు పడ్డాయి అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్కాపురం మారుతుంది అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పడటం వలన శాంతిభద్రతలపై మరింత దృష్టి పెట్టే అవకాశం లభించింది. అన్నారు. మొట్టమొదటి ఎస్పీగా తాను ఉండే అవకాశం రావడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. దామచర్ల సత్య మాట్లాడుతూ భౌగోళికంగా వేరుపడినప్పటికీ అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం సమిష్టిగా ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. మార్కాపురం ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కోసం 2 నెలలకు పైగా ఈ ప్రాంత ప్రజలు గతంలో పోరాడారని, అదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. మార్కా'పూర్' అని కాకుండా, అభివృద్ధి ప్రతిధ్వనించేలా ఇకనుంచి మార్కా'పురం' అని పిలుచుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లాను ' చంద్రన్న మార్కాపురం జిల్లా'గా పేరు మార్చేలా అందరూ మరోసారి కృషి చేయాలని ఆయన అన్నారు. అధికార యంత్రాంగానికి ప్రజలందరూ సహకరిస్తారని, అదేవిధంగా జిల్లా అభివృద్ధికి అధికారులు కూడా తమ వంతు పాత్ర పోషించాలని ఆయన కోరారు. వెలుగొండ ప్రాజెక్టును కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అక్కడ తాను గుడి కట్టిస్తానని ప్రకటించారు. గిద్దలూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా పరిపాలన కేంద్రం అందుబాటులో ఉండటం వలన ప్రభుత్వ సేవలు, అభివృద్ధి వేగవంతమవుతాయి అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వివిధ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడడమే దీనికి నిదర్శనం అన్నారు. గూడూరి ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల నుంచి కూడా వలస కూలీలు ఎక్కువగా ఉంటున్నారని, నూతనంగా జిల్లా ఏర్పడటం వలన ఈ పరిస్థితిలో మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డిఆర్ఓ బి.చిన ఓబులేసు, మార్కాపురం ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చర్జ్ ఇమ్మడి కాశీనాథ్, పలు శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.అనంతరం అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా అభివృద్ధి పథంలో నడిచేలా పనితీరుపై ఆయన దిశా నిర్దేశం చేశారు.





# పింఛన్లు పంపిణీ చేసిన పోట్ల గోవింద్



**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 31**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం తెల్లగట్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.పుల్లల చెరువు మండల టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నుంచే పింఛన్ పంపిణీ కార్యక్రమం సందడిగా సాగింది. ఎంపీపీ కందుల వెంకటయ్య,అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు కలిసి గ్రామంలోని ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పింఛన్లను అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పింఛన్ పంపిణీలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెంచిన పింఛన్లు అందించబడుతు న్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.వృద్ధులు, వితంతువులకు నాలుగు వేల రూపాయలు, వికలాంగులకు ఆరువేల రూపాయలు చొప్పున నేరుగా ఇంటి వద్దనే అందజేశారు.గ్రామంలోని ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు చేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు పోట్ల గోవింద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందుల వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేటట్లు టీడీపీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియదాస్, సచివాలయం ఎంపీడీవో చక్రవర్తి, సెక్రటరీ కిరణ్ కుమార్,ముటుకుల సొసైటీ డైరెక్టర్ గద్దె వెంకటేశ్వర్లు,సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 31**



మంచి మనసున్న మారాజులైనా యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు 2026నూతన సంవత్సరం లో సుఖ శాంతులతో వర్ధిల్లాలని,స్థానిక ఎమ్మెల్యే వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వైస్సార్సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో ఆనందంగా జీవనం సాగించిన ప్రజలు, మరల జగనన్న ప్రభుత్వం రావాలని కోరుకోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగను సంబరంగా జరుపుకుని బోగి మంటలతో బోగా భాగ్యలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# 30 పోలీస్ యాక్ట్ కొనసాగింపు

## - ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 31**




శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తంగా, ఒంగోలు సబ్‌డివిజన్ పరిధిలో భాగంగా 01 జనవరి 2026 నుండి 31 జనవరి 2026 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఒంగోలు డీఎస్పీ రాయపాటి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంఘాలు, కార్మిక యూనియన్లు, రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు లేదా ధర్నాలు నిర్వహించకూడదని డిఎస్పీ స్పష్టం చేశారు. ఏదైనా కార్యాచరణ నిర్వహించాలనుకుంటే, సంబంధిత పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవలని, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.

# ప్రజల ఆకాంక్షల మేరకు నూతన మార్కాపురం జిల్లా - లంకా దినకర్

**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు డిసెంబర్ 31**



ప్రజల ఆకాంక్షల మేరకు పశ్చిమ ప్రకాశం జిల్లాని మార్కాపురం కేంద్రంగా పరిపాలన సౌలభ్యం కోసం జనవరి-1 నుండి కొత్త జిల్లాగా ఆ ప్రాంత ప్రజలకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సేవలు అందిస్తున్నదని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ( వికసిత్ భారత్ - స్వర్ణాంధ్రప్రదేశ్ ) చైర్మెన్ లంకా దినకర్ తెలియజేశారు. గడచిన 2025వ సంవత్సర విజయాలను నెమరు వేసుకుంటూ దేశం.. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సరం 2026 మరింత మంచి జరగాలని కలియుగ ఇష్ట దైవం వేంకటేశ్వర స్వామిని ప్రార్ధిస్తున్నట్లు తెలిపారు. మరోవంక రాష్ట్ర ఆర్ధిక వృద్ధి - ప్రగతి - స్వర్ణాంధ్ర; - శుభతరుణంలో ఆ ప్రాంత వాసులకు శుభాకాంక్షలు, కొత్త పోలవరం జిల్లాలోని ప్రజలకు శుభాభినందనలు తెలిపారు. నూతన జిల్లాలు వివిధ జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేయడంతో గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను డబుల్ ఇంజిన్ సర్కార్ దిద్దుబాటు చేయడం జరిగిందని తెలిపారు. కందుకూరు, అద్దంకి కోరుకున్న విధంగా ఒంగోలు కేంద్రంగా ప్రకాశం జిల్లాలో కొనసాగడానికి ఆయా నియోజకవర్గాల్లోని ప్రజలు ఆకాంక్షించారో, వారి కల సాకారం చేసినందుకు, దశాబ్దాల కల మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం ప్రజలకు, ప్రకాశం జిల్లాలో తిరిగి కలిసిన అద్దంకి.. కందుకూరు నియోజకవర్గం ప్రజలకు దినకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గరుకుపాలెంలో మేలు జాతి దూడల ప్రదర్శన

**వలేటివారిపాలెం, పెన్ పవర్ డిసెంబర్ 31**

పోలినేనిచెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని గరుకుపాలెంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమం బైఫ్ సంస్థ ఐటీసీ వారి ఆర్థిక సహకారంతో బుధవారం నిర్వహించారు . ఈకార్యక్రమాన్ని స్థానిక మండల పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు ప్రారంభించారు . బైఫ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధి ఓందేవ్ మరియు అడిషనల్ చీఫ్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ కుమారప్ప ఈకార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైఫ్ సంస్థ ద్వారా వ్యవసాయంతోపాటు పశు సంవర్ధక శాఖలో కూడా బ్రీడ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ చేస్తున్నామని తెలిపారు. పశు సంపద పెంపోందించటంతో పాటు పాల ఉత్పత్తి పెరిగి రైతు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. సహాయ సంచాలకులు డాక్టర్ చెన్నకేశవులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా అమలవుతున్న కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా వివరించారు. జనవరి 17 నుండి ఉచిత నట్టల నివారణకు మందులు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా లింగ నిర్ధారిత వీర్యాన్ని వాడటం వలన 90 శాతం ఆడ దూడలు పుడతాయని ఒక ఇంజక్షన్ 150 రూపాయలకే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కావున పశుపోశకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .పోకూరు పశు వైద్యులు డా. సుదర్శి సుధాకర్ దూడలకు జున్ను పాలు ప్రాముఖ్యత, దూడల సంరక్షణ



పశువులు, గొర్రెలలో వచ్చే వ్యాధులు వాటి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పశు పోషకులను ప్రొత్సహించటం కోసం 70 మంది రైతులకు 2లీటర్స్ క్యాన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బైఫ్ సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి కుమార్, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ పి శ్రీనివాసులు బైఫ్ సంస్థ టెక్నీషియన్స్ శరత్



బాబు, మహేంద్ర బాబు,నాగయ్య, వెంకట నారాయణ, ఈశ్వరయ్య గరుకుపాలెం గ్రామ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, పాడి రైతులు, సన్న జీవాల రైతులు పాల్గొన్నారు.

# 10మంది పేదలు, వితంతువులకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ

**లిటరసీ ఇండియా ట్రస్ట్ సహకారంతో, షాలోమ్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో కసినేపల్లె లో కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమం.**




**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 31**

కొమరోలు మండలం కసినేపల్లె గ్రామంలోని షాలోమ్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో వయోజన విద్యా కేంద్రంలో పేదలు, నిరుపేదలకు ,వితంతువులకు బుధవారం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. షాలోమ్ మినిస్ట్రీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బిజ్జం చిన్న నరసింహులు ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని వయోజన విద్య కేంద్రంలోని పదిమంది పేదలు వితంతువులకు లిటరసీ ఇండియా ట్రస్ట్ సహకారంతో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య మాట్లాడుతూ ,కొమరోలు మండలంలోని 15 గ్రామాలలో వయోజన విద్యా కేంద్రాలను నెలకొల్పి నిరక్షరాసులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదియే కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు .అంతేకాక పేద నిరుపేదల జీవనోపాధికి తమ సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు .అందులో భాగంగా లిటరసీ ఇండియా ట్రస్టు సహకారంతో పదిమంది పేద నిరుపేదలకు వితంతువులకు జోనోపాధికి అవసరమైన కుట్టు మిషన్లను పంపిణీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కావున కుట్టు మిషన్లు పొందిన పేదలు, వితంతువులు కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకొని తమ జీవనోపాధిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో బిజ్జం రంగనాయకులు, పి ఓ లు మరియదాసు దీవెనమ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు. తమకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేసి తమను జీవనోపాధిని మెరుగుపరుచుకునేందుకు సహకరించిన ఇండియా ట్రస్ట్ ప్రతినిధులకు ,షాలోమ్ మినిస్ట్రీస్ ప్రతినిధులకు నిరుపేద మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలంతా శాంతి, సమాధానంతో జీవించాలి... ఎస్ఐ సంపత్ కుమార్

**పుల్లలచెరువు పెన్ పవర్ డిసెంబర్ 31**




పుల్లలచెరువు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సై సంపత్ కుమార్. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అనేది కొత్త ఆశలకు, కొత్త లక్ష్యాలకు నాంది. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలి. ప్రజలంతా పరస్పర సహకారం, శాంతియుత వాతావరణంతో జీవించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.అలాగే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరుల ప్రాణాలకు హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.పుల్లలచెరువు మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తుందని, ప్రజల సహకారం ఉంటేనే సమాజంలో శాంతి, భద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఎస్సై సంపత్ కుమార్ అన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని, ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.నూతన సంవత్సరాన్ని ప్రశాంతంగా, ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని కోరుతూ మరోసారి మండల ప్రజలందరికీ ఎస్సై సంపత్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొంది, బదిలీపై వెళ్లిన దేవరశెట్టి బ్రహ్మయ్యకు సన్మానం

**కొమరోలు మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య ఆధ్వర్యంలో ఘన సన్మానం**




**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 31**

కొమరోలు గ్రామపంచాయతీ గ్రేడ్ వన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పనిచేస్తూ, ఇటీవల డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొంది కంభం స్పెషల్ గ్రేడ్ గ్రామపంచాయతీకి బదిలీ అయిన దేవరశెట్టి బ్రహ్మయ్యకు బుధవారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. దేవరశెట్టి బ్రహ్మయ్య గత ఏడాదిగా కొమరోలు లోని గ్రామపంచాయతీలో గ్రేడ్ వన్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా పనిచేస్తూ ,పంచాయతీ అభివృద్ధికి కృషి చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటిని పరిష్కరించి ప్రజలకు గ్రామపంచాయతీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందించారు . అంతేగాక కొంతకాలం పాటు కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహించి మండల అభివృద్ధికి కృషి చేశారు. కాగా బ్రహ్మయ్యకు గ్రామ వార్డు సచివాలయాల పర్యవేక్షణ విభాగానికి డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి కల్పించి కంభం స్పెషల్ గ్రేడ్ గ్రామపంచాయతీకి బదిలీ చేశారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు . ఆ సందర్భంగా బ్రహ్మయ్యను శాలువా పూలమాల జ్ఞాపకలతో కామూరి అమూల్య దంపతులు, కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఆ సందర్భంగా కొమరోలు మండల అధ్యక్షురాలు అమూల్య మాట్లాడుతూ బ్రహ్మయ్య కొమరోలు గ్రామపంచాయతీ అభివృద్ధికి, మండల పరిషత్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ,ఆయన సేవలు మరువరానివని ,తోటి ఉద్యోగులకు ఆదర్శప్రాయం అని కొనియాడారు. ఆ కార్యక్రమంలో కామూరి అమూల్య భర్త తాటిచర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో సత్యం ,డిప్యూటీ ఎంపీడీవో లు చెన్నారావు, ప్రసాద్ , పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్ ,టైపిస్ట్ శేఖర్ రెడ్డి తో పాటు పలు శాఖల అధికారులు ,గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, కొమరోలు గ్రామ సచివాలయాల కార్యదర్శి ఓ ఆర్ జనార్దన్ రెడ్డి, గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొని బ్రహ్మయ్యను శాలువా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. తనను ఘనంగా సన్మానించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు సచివాలయాల కార్యదర్శులు సిబ్బందికి మండల పరిషత్ కార్యాలయ సిబ్బందికి బ్రహ్మయ్య ధన్యవాదాలు తెలిపారు.

# అంక భూపాలపురంలో ఎన్టీఆర్ భరోసా ముందస్తు పెన్షన్లు పంపిణీ



**వలేటివారిపాలెం,పెన్ పవర్, డిసెంబర్ 31**

పేదల పాలిట వరంగా మారిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావు ఆదేశాల మేరకు అంక భూపాల పురం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మోహన్ కుమార్ బుధవారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఆయన వెంట గంగాడి రవి, పెగడ మల్లికార్జున, మీసాల మల్లికార్జున, సచివాలయ సిబ్బంది అల్లా బాషా ఉన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కట్టా

**వలేటివారిపాలెం,పెన్ పవర్ డిసెంబర్ 31**



మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ కు, వలేటివారిపాలెం వైసీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ నెల్లూరు జిల్లా వైసీపీ పార్టీ రైతు వింగ్ వైస్ ప్రెసిడెంట్ కట్టా హనుమంతరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరం లో ఎన్నో ఆశలు, ఆశయాలతో నియోజకవర్గ ప్రజల కలలన్నిటిని సాకారం చేయాలని, నియోజకవర్గం లోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆనందం, విజయం, శాంతి మరియు కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, కొత్త ఏడాదిలో అద్భుతమైన జ్ఞాపకాలు సృష్టించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# పొదిలిలో చురుగ్గా పెన్షన్ల పంపిణీ





**పొదిలి, పెన్ పవర్, డిసెంబర్ 31,**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం కింద ప్రతినెల పంపిణీ చేసే పెన్షన్ల కార్యక్రమం బుధవారం నాడు చురుగ్గా జరిగింది. నూతన సంవత్సరం గురువారం నుండి ప్రారంభం కానుంది. అందువల్ల పేద వర్గాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ముందుగానే పెన్షన్ల పంపిణీ కోసం నిధులను విడుదల చేసింది. దీంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పొదిలిలో ఎంతో అట్టహాసంగా, పండుగ వాతావరణం లో జరిగింది. తెల్లవారుజాము నుండే సంబంధిత సచివాలయాలకు చెందిన అధికారులతో పాటు ఆయా పరిధిలోని తెలుగుదేశం నాయకులు పెన్షనర్ల ఇండ్ల వద్దకు వెళ్లి పెన్షన్ నగదును అందజేశారు. ఉదయాన్నే తమ ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్ నగదును అందజేయడం పట్ల పెన్షన్ దారులు కూటమి ప్రభుత్వానికి, అధికారులకు, నాయకులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి డాక్టర్ దోలా

### నూతన మార్కాపురం జిల్లా ఇంచార్జ్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి.హర్షవర్ధన్ రాజు





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ డిసెంబర్ 31**

నూతన మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంతో బుధవారం మార్కాపురం డి.ఎస్.పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఇన్చార్జి ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు తో కలిసి మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ పి. రాజాబాబు, మారీ టైం బోర్డు దామచర్ల సత్య, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా మార్కాపురం జిల్లా ఇన్‌చార్జి ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి. హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై నిరంతర నిఘా, గంజాయి%--%డ్రగ్స్ పూర్తిస్థాయి నిర్మూలన, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతను మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.నూతన జిల్లాకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర డీజీపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా అభివృద్ధి ప్రజల భద్రత కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామన్నారు. మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి బాధితుడికి తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గుట్కా, గంజాయి, నాటు సారా వంటి అసాంఘిక కార్యకలాపాలను సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానని, పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం పరిసర ప్రాంతాలు, పాత బిల్డింగ్, పాత పోలీస్ క్వార్టర్స్‌లను పరిశీలించి, పోలీస్ పరిపాలన కార్యాలయాలకు ఉపయోగపడేలా యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి మార్కాపురం పట్టణంలోని పట్టు పరిశ్రమ శాఖ, ఎస్వీకేపీ కళాశాల పరిసరాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ యు. నాగరాజు, ఎస్బీ డీఎస్పీ చిరంజీవి, కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్‌స్పెక్టర్ దేవప్రభాకర్, మార్కాపురం సీఐ సుబ్బారావు, త్రిపురాంతకం సీఐ అసన్, కనిగిరి సీఐ శ్రీనివాసులు, వైపాలెం సీఐ అజయ్ కుమార్, పామూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**పీసీపల్లి, పెన్ పవర్ డిసెంబర్ 31**

2026 వ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని యువత ఉజ్వల భవిష్యత్తుకు మరియు నూతన లక్ష్యాలను సాధించడానికి నూతన సంవత్సరం ప్రేరణని ఇవ్వాలని లక్ష్మక్కపల్లి మాజీ సర్పంచ్ కోటపాటి మాల్యాద్రి మండలం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు - ఎమ్మెల్యే దామచర్ల



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు డిసెంబర్ 31**

ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులకు, ప్రభుత్వ అధికారులకు, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు, అభిమానులకు, తెలుగుదేశం పార్టీ కు టుంబ సభ్యులకుఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ ఇంటూరి



**వలేటివారిపాలెం, పెన్ పవర్ డిసెంబర్ 31**

వలేటివారిపాలెం మండల ప్రజలకు జెడ్పీటీసీ ఇంటూరి భారతి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026వ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సామరస్యాలతో, ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా, పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు - మాజీమంత్రి శిద్దా రాఘవరావు



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు డిసెంబర్ 31**

2026 నూతన సంవత్సరం మీ అందరికి శుభం జరగాలని, రాష్ట్ర ప్రజలందరూ ;కుటుంబాలతో, సన్నిహితు లతో సంతోషంగా నూతన; సంవత్సర వేడుకలు జరుపుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి సిద్ధ రాఘవరావు తెలిపారు. రాబోయే నూతన సంవత్సరంలో అనుకున్న విజయాలు మీ సొంతం కావాలని ఆకాంక్షిస్తు అందరికి నూతన; సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు.

## నృత్య ప్రదర్శనలో భవనం సాయిజాశ్రితకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ డిసెంబర్ 31**



ఒంగోలులోని అపెక్స్ హైస్కూల్ విద్యార్థిని, భవనం సాయిజాశ్రిత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. 2025 డిసెంబర్ 27న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్ అకాడమీ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సంయుక్తంగా నిర్వహించిన కూచిపూడి కళావైభవం-2 నాట్య ప్రదర్శనలో పాల్గొని సర్టిఫికెట్ ను అందుకుంది. గ్రాండ్ మాస్టర్ గా, నాట్య కళైమగల గా గుర్తింపుగాంచిన భవనం సాయిజాశ్రిత, విభిన్న వ్యక్తిగత ప్రదర్శన గాను ఇండియా, ఏషియా, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఇప్పటికే భరతనాట్యం, కూచిపూడిలలో 17 రికార్డులను సాధించి భారత దేశ శాస్త్రీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న విషయం విధితమే. సాయిజాశ్రిత అమ్మమ్మ తాతయ్యలైన, ఎం అనిత, ఎం జాలరామయ్య, తల్లిదండ్రులైన ఎం వసుజా, భవనం నాగ కిషోర్ ముఖ్యంగా సాయి గురువు మాధురి కి శాస్త్రీయ నాట్య రూపాలలో సాయిజాశ్రిత మార్గదర్శయులైనందుకు ప్రశంసనీయులు. ఈ సందర్భంగా అపెక్స్ స్కూల్ యాజమాన్యం, గురువులు, పలువురు అభినందనలు తెలియపరిచారు.

# మండల పరిషత్ అభివృద్ధికి ఎంపీడీవో సత్యం అందించిన సేవలు మరువరానివి

**పదవి విరమణ చేసిన ఎంపీడీవో సత్యమును ఘనంగా సన్మానించిన ఎంపీపీ కావూరి అమూల్య, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు.**

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 31**

కొమరోలు మండల పరిషత్ అభివృద్ధికి ఎంపీడీవో సాని కొమ్ము సత్యం అందించిన సేవలు మరువరానివని కొమరోలు మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య పేర్కొన్నారు. గత మూడు మాసాలుగా కొమరోలు ఎంపీడీవో గా పనిచేసిన ఎస్ సత్యం బుధవారం పదవి విరమణ చేశారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షత వహించగా ,గిద్దలూరు, రాచర్ల ,అర్థవీడు మండలాలకు చెందిన ఎంపీడీవోలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీపీ కామూరి అమూల్య మాట్లాడుతూ, ఎంపీడీవో గా సత్యం 99 రోజులు మాత్రమే పనిచేశారని ,అయితే ఆయన కాలంలో మండలం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. స్నేహ ,సహనశీలిగా, సౌమ్యనిగా గుర్తింపు పొందిన సత్యం మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. మరి కొంత కాలం పాటు సత్యం ఎంపీడీవో గా కొనసాగి ఉంటే ఆయన సేవలను మరింతగా సద్వినియోగం చేసుకునే వారమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది,,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సత్యం సేవలను కొనియాడుతూ ఉపన్యసించారు. ఆ కార్యక్రమంలో సత్యం దంపతులను మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య ,ఆమె భర్త తాటిచెర్ల ఎంపిటిసి సభ్యులు కామూరి శ్రీనివాసరెడ్డి,



గిద్దలూరు రాచర్ల అర్థవీడు ఎంపీడీవోలు, కొమరోలు డిప్యూటీ ఎంపీడీవోలు చెన్నారావు, ప్రసాద్ ,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తదితరులు శాలువా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఆ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యం సతీమణి కూతురు, అల్లుడు, మనుమరాలు, కొమరోలు ఎంఈఓ లు వెంకటేశ్వర్లు బొర్ర వెంకటరత్నం, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి ఏపీ ఓ మహాలక్ష్మి దేవి, ఎపిఎం విద్యాసాగర్ ,రాచర్ల ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస కుమార్, అర్ధవీడు ఎంపీడీవో మహబూబ్ పీరా, మండలంలోని గ్రామ సచివాలయాల కార్యదర్శిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోస్ట్ గార్డ్ ఉద్యోగికి ఘన సన్మానం



**గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 31**

గిద్దలూరు మండలం ముళ్లపాడు గ్రామంలోని గంజి భద్రయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల నందు బుధవారం సాయంత్రం కోస్ట్ గార్డ్ పాలకొలను రమణారెడ్డికి ప్రధానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు వివరాలలోకి వెళితే కడప జిల్లా కలసపాడు మండలం తెల్లపాడు పరిధిలోని కొండపేట వాసి అయిన పాలకొలను రమణారెడ్డి భారత నేవీలో కోస్ట్ గార్డుగా ఉద్యోగం చేస్తూ పాకిస్తాన్ బార్డర్ అయిన గుజరాత్ లో ఉన్న సమయంలో భారత జాలర్లను పాకిస్తాన్ నేవీ ఉద్యోగులు పట్టు కెళ్లినట్లు భారత నేవీ అధికారులకు సమాచారం అందింది. భారత జాలర్లను విడిపించేందుకు రమణారెడ్డి నేను వెళతానని సంబంధిత భారత దేశ అధికారికి తెలియజేసి మన భారతీయులను విడిపించడానికి సర్వ ప్రయత్నం చేయగా మన జాలర్లు కనపడకపోవడంతో మన బార్డర్ లో సంచరిస్తున్న పాకిస్తాన్ జాలర్లను 14 మందిని భారత దేశ బార్డర్లోకి తీసుకురావడంతో పాకిస్తాన్ చెందిన అధికారులు భారతదేశానికి చెందిన అధికారులు సంప్రదింపులతో భారత జాలర్లను ఏడు మందిని విడిపించారు అలాగే వారి 14 మంది జాలర్లను కూడా పాకిస్తాన్ కు పంపిచారు . అందులో ప్రధాన పాత్ర పోషించిన పాలకొలను రమణారెడ్డికి రాష్ట్రపతి భవనము నుండి సి జి సి మెడల్ కు ఎన్నిక చేశారు ఈ సందర్భంగా ముళ్లపాడు గంజి భద్రయ్య మెమోరియల్ స్కూల్లో పిల్లల సమక్షంలో ఘనంగా సత్కరించారు. అనంతరం కోస్ట్ గార్డు రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మనకంటూ ఓ కల ఉంటుంది దానిని నెరవేర్చుకోవడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అభివృద్ధి కార్యదర్శి సయ్యద్ ఫరూక్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తంగిరాల కాశి బాబు ప్రధానోపాధ్యాయురాలు కొండా లక్ష్మీదేవి, పోలయ్య, శేష కుమార్, అరుణ, రమణారెడ్డి, నెమిలయ్య, పాండురంగస్వామి, పార్థసారథి, శ్రీరామ్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లినగరం హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి, ఆర్మీ జవాన్ సిద్దయ్య.

**తమ తల్లి దూదేకుల దస్తగిరమ్మ జ్ఞాపకార్థం టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సిద్దయ్య.**

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 31**




తాను గతంలో చదువుకున్న పాఠశాల పై ఉన్న మమకారం తోపాటు ఆ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అల్లినగరం హై స్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థి, సర్విరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ దూదేకుల సిద్దయ్య తన తల్లి స్వర్గీయ దస్తగిరమ్మ జ్ఞాపకార్థం టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కొమరోలు మండలం సర్విరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దూదేకుల సిద్దయ్య గతంలో కొమరోలు మండలం అల్లినగరంలో గల మునుగునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యాభ్యాసం చేశారు. ప్రస్తుతం దూదేకుల సిద్దయ్య ఆర్మీలో చేరి సైనికునిగా పనిచేస్తున్నారు. అయితే గతంలో తాను చదువుకున్న పాఠశాలపై ఉన్న మమకారం తో పాటు ఆ పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆ పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే ఆశయంతో సిద్దయ్య తన సొంత డబ్బుతో 10వ తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను కొనుగోలు చేశాడు. వాటిని తన తల్లి స్వర్గీయ దస్తగిరమ్మ జ్ఞాపకార్థం పంపిణీ చేసేందుకు నిర్ణయించుకున్నాడు. ఆ మేరకు బుధవారం అల్లినగరంలోని హై స్కూల్ కు తన మిత్రుడు కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డి తో అల్లినగరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ కు స్టడీ మెటీరియల్ అందజేయించి టెన్త్ విద్యార్థులకు పంపిణీ చేయించారు. దీనితో పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుత సైనికొద్యోగి సిద్దయ్యను, ఆ పాఠశాల హెడ్మాస్టర్ మామిడి పద్మజ, ఉపాధ్యాయులు అభినందించారు .తాము పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించాలనే లక్ష్యంతో తమకు స్టడీ మెటీరియల్ అందజేయించిన ఆర్మీ జవాన్ సిద్దయ్యకు ఆ పాఠశాల విద్యార్థులు ధన్యవాదాలు తెలుపుతూ, ఆయన తల్లి దస్తగిరమ్మ పవిత్ర ఆత్మ కు శాంతి కలగాలని, సిద్దయ్య దేశ సేవ చేస్తూ మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని కోరుతూ ప్రార్థించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రాజు, పిచ్చయ్య, శివరాం, చంద్రమోహన్ ,హరి కుమార చౌదరి ,కృష్ణమూర్తి ,ఆదిలక్ష్మి శ్రీనివాసులు, బోధనేతర సిబ్బంది ఫకీరయ్య ,అశ్వినీ దేవి ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సి ఈ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా లవ్ ఫీస్ట్ వేడుకలు - పాల్గొన్న మండవ మురళీకృష్ణ




**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు డిసెంబర్ 31**

సిఈ సొసైటీ కబాడీపాలెం ఆధ్వర్యంలో ఒంగోలు కబాడీపాలెం కమ్యూనిటీ హాల్ నందు లవ్ ఫిస్ట్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ రోజు నుంచి ఈ సంవత్సరం చివరి రోజు అందరూ ఒకచోట చేరి లవ్ ఫిస్ట్ (ప్రేమ విందు ) వేడుక లు జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. ఉపాస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చవల ప్రకాష్ మాట్లాడుతూ క్రిస్మస్ ముగింపులో లవ్ ఫిస్ట్ ( ప్రేమ విందు) అందరూ ఒకచోట చేరి జరుపుకోవడం ఐక్యతకు మానవ సంబంధాలకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజె సొల్యూషన్ ప్రియా చలికాలంలో ఇబ్బంది పడుతున్న పేదలకు అతిథులచే దుప్పట్లు పంపిణీ చేయించారు. అనంతరం ముందస్తు 'నూతన సంవత్సర వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అందరూ ప్రేమ విందు స్వీకరించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళ సుబ్బారావు, దన్నారపు మస్తాన్ రావు, నూక తోటి శరత్ బాబు, చిక్కాల కిరణ్ కుమార్ తో పాటు సి ఈ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించాలి




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 31**

గత విద్యా సంవత్సరంలో జిల్లా,మండల స్థాయిలో తమ రెయిన్బోహైస్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించి అగ్ర భాగనా నిలిచిందని, 2026లో కూడా విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని రైన్ బో హై స్కూల్ చైర్మన్ దొంత కిరణ్ గౌడ్ అన్నారు. బుధవారం హైస్కూల్ లో 2026 సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యలో రాణిస్తూ తమ మేధస్సును పదును పెట్టాలని, తల్లి దండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలా కరాస్పాండెంట్ దొంత కిషోర్ గౌడ్,ఇంచార్జి షేక్ సలీం, ఏ ఓ కొమ్మురవి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, నాగేశ్వరావు, చెన్నయ్య, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పించన్లు పంపిణీ



**పీసీపల్లి, పెన్ పవర్ డిసెంబర్ 31**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఒంగోలు పార్లమెంట్ బీసీ సెల్ కార్యదర్శి కోమటిగుంట్ల వీరయ్య అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆయన వెంగళాయపల్లి గ్రామంలో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన పింఛన్ నగదును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్ల మొత్తాలను ఒకేసారి పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఏడాదికి 250 రూపాయల చొప్పున పెంచుతూ ప్రజలను మోసం చేశారని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ చంద్రబాబు నాయుడు మాత్రం పించన్ల విషయంలో వెనక్కి తగ్గడం లేదన్నారు.

## పొదిలిలో ముక్కోటి ఏకాదశి పండుగ వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, డిసెంబర్ 31**

పొదిలిలో ముక్కోటి ఏకాదశి పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రావణి ఎస్టేట్ లో గల లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా దేవాలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు పట్టణ ప్రధాన వీధుల్లో సాగింది. ఊరేగింపులో స్వామివారి వేషధారణ ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, సురేఖ దంపతులు లక్కీ డ్రా ద్వారా మహిళా భక్తులకు చీరలను పంపిణీ చేశారు. ఆలయ నిర్వాహకులు అనిల్ కుమార్ దంపతులను ప్రత్యేకంగా అభినందించడం తోపాటు వారిని శాలువతో సత్కరించారు.



# మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే జైలుకే!

## పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్

**పొదిలి, పెన్ పవర్, డిసెంబర్ 31**



మద్యం సేవించి అల్లర్లకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కుమార్ హెచ్చరించారు. సంవత్సరపు చివరి రోజు, మరియు నూతన సంవత్సరం సందర్భంగా ఎవరైనా మద్యం సేవించి అల్లర్లకు పాల్పడిన, నియమ నిబంధనలను అతిక్రమించిన అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని సీఐ రాజేష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం రాత్రి తొమ్మిది గంటల నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నామని, అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు సీఐ రాజేష్ కుమార్ చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, నియమ నిబంధనలను అతిక్రమించిన అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని సిఐ రాజేష్ కుమార్ హెచ్చరించారు. సంవత్సరపు చివరి రోజు మరియు నూతన సంవత్సరపు వేడుకలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని సిఐ రాజేష్ కుమార్ సూచించారు. అలాకాకుండా ప్రశాంత వాతా వరణానికి భంగం కలిగించిన, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించిన అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు సిఐ రాజేష్ కుమార్ హెచ్చరించారు.

# వినూత్నంగా ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

*:శాలువాలు బొకేలు పూలమాలలకు నో ఎంట్రీ*

*:నూతన సంవత్సర వేడుకలకు ఆహ్వానం*

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31**



2026 నూతన సంవత్సర వేడుకలు కందుకూరులోని టిడిపి కార్యాలయంలో, గురు వారం నిర్వహించ బడతాయి అని టిడిపి కార్యాలయం బుధ వారం ఓ ప్రకటనలో తెలిపారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఉదయం 9 గంటల నుంచి అందుబాటులో ఉంటారు. అయితే పేదలకు ఉపయోగపడే విధంగా ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వేడుకలకు వచ్చేవారు శాలువాలు, పూలదండలు, బొకేలు తీసుకురావద్దని మనవి చేసారు. వాటి బదులుగా నోటుపుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పాడ్లు లాంటి వస్తువులు తీసుకువస్తే పేద విద్యార్థుల చదువులకు సహాయం చేసినట్లు అవుతుంది అని అన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు, అధికారులు సహకరించవలసిందిగా కోరారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## -ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31:**



ఈ 2026 వ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్ని, యువత ఉజ్వల భవిష్యత్తుకు నూతన లక్ష్యాలను సాధించడానికి నూతన సంవత్సరం ప్రేరణని ఇవ్వాలని కోరుకుంటూ అందరికీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రకాశంలో ఐపీఆర్ వర్క్‌షాప్




కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31:

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల స్వయంప్రతిపత్తి లో ఐపీఆర్ పరిశోధన ప్రతిపాదన రచనపై ఒక రోజు వర్క్‌షాప్‌ను ఘనంగా నిర్వహించారు. పరిశోధన, నవోత్తేజానికి దిశానిర్దేశం చేసే ఈ కార్యక్రమానికి వనరుల వ్యక్తిగా డా. సి. మధన్ కుమార్ రెడ్డి అసోసియేట్ ప్రొఫెసర్ విభాగాధిపతి కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం అన్నమాచార్య విశ్వవిద్యాలయం రాజంపేట పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మేధోసంపత్తి హక్కుల ప్రాధాన్యత, పరిశోధన ప్రతిపాదనను నాణ్యంగా రూపొందించే విధానం, నిధులతో కూడిన పరిశోధన అవకాశాలు, నవోత్తేజంపై స్పష్టమైన అవగాహన కల్పించారు. వాస్తవ అనుభవాలతో ఇచ్చిన మార్గదర్శనం అధ్యాపకులు మరియు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో పరిశోధన అభివృద్ధి విభాగం, అలాగే ఐక్యుఏసీ విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ పరిశోధన సంస్కృతిని బలోపేతం చేయడం అభినందనీయమని అన్నారు. ఐపీఆర్ పరిశోధన ప్రతిపాదన రచన వంటి సమకాలీన అంశాలపై ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహించడం ద్వారా అధ్యాపకులు, విద్యార్థులు నిధులతో కూడిన పరిశోధనల దిశగా ముందుకు సాగేందుకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. సంస్థలోని ఆర్ అండ్ డి ఐక్యుఏసీ విభాగాల చురుకైన పాత్ర కళాశాల అకడమిక్ ప్రతిష్ఠను మరింత పెంచుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధన అభివృద్ధి విభాగం డైరెక్టర్ డా. కె. లక్ష్మణ రావు, ఐక్యుఏసీ సమన్వయకర్త డా. కె. సుబ్బా రెడ్డి, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


# ప్రతి ఇంటికి సంక్షేమం -ప్రతి గ్రామంలో అభివృద్ధి అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## సుఖసంతోషాల్లో ప్రజలు ఎమ్మెల్యే ముత్తుముల

## గిద్దలూరు పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి -ఎమ్మెల్యే ముత్తుముల..

**గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్31**

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమం – ప్రతి గ్రామంలో అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని , దీంతో ప్రజలు సుఖసంతోషాలతో జీవనం సాగిస్తూ కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు విస్వాసం పెంచుకున్నారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గిద్దలూరు పట్టణం, రాచర్ల రోడ్డులోని పూలబజారులో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి చేశారు. వృద్ధులకు, దివ్యాంగులకు, పెన్షన్ నగదును అందచేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు ఆయన ప్రసంగం కొనసాగిస్తూ "మన కూటమి ప్రభుత్వం ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లను ఇంటింటికి అందజేస్తోందని, అభివృద్ధి – సంక్షేమం రెండు కళ్ళ లాగా ముందుకు తీసుకెళ్తూన్నామని దేశ శ్రేయస్సుకు పాటు పడే ప్రధాని నరేంద్ర మోడీ, విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టుదల కలిగిన నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కలయికతో రాష్ట్రంలో ప్రజా పాలన సూపర్ హిట్ అయ్యిందన్నారు. మొత్తం జనాభాలో 13 శాతం మందికి పింఛన్లు అందించటం కూటమి ప్రభుత్వం యొక్క ఘనత అన్నారు, కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ. 33,000 కోట్లకు



పైగా పింఛన్లకు నిధులు మంజూరు చేస్తోందన్నారు. అదే విధంగా గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో 3300 మందికి రూ. కోటి 48 లక్షల 98 వేల రూపాయలు అందచేస్తున్నామన్నారుఅదే విధంగా జీఎస్టీ 2.0 విధానంతో పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. గత వైసీపీ పాలకులు ట్రూ ఆఫ్ చార్జీల పేరిట పేద ప్రజల పై విద్యుత్ చార్జీలు అదనంగా మోపితే, నేడు కూటమి ప్రభుత్వం ట్రూ డౌన్ ద్వారా విద్యుత్ చార్జీలను తగ్గించిందన్నారు.. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం, సంక్షేమాన్ని అందించే పాలన ఒక్క కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. చెప్పిన విధంగానే తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15 వేల చొప్పున తల్లుల ఖాతాలో జమచేశామన్నారు, 3ఉచిత గ్యాస్ సిలెండర్లు, స్త్రీ లకు ఉచిత బస్ ప్రయాణం,అన్నదాత సుఖీభవ , ఆటోవాల లకు నగదు జమ ఇక ఎన్నోపథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, స్థానిక తెలుగుదేశం నాయకులు పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, బద్రి బాషా, అబ్బు ఓబయ్య, ఓబిలిబోయిన వెంకటయ్య, బొజ్జా రంగనాథ్, ఉలాపు బాల చెన్నయ్య, గులాం గోవింద్, సాగనబోయిన శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్, లోక్కు రమేష్, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ పెద్ద మస్తాన్, గోపారపు గోపాల్ రెడ్డి, మరియు పట్టణ నాయకులు అధికారులు పాల్గోన్నారు.

# పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి స్వామి





**పొన్నలూరు పెన్ పవర్ డిసెంబర్ 31**

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులు వికలాంగులు కార్మికులు వితంతువులు వ్యాధిగ్రస్తులకు తదితర బలహీన వర్గాల వారికి బుధవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పెన్షన్ ను పంపిణీ చేశారు. మండలంలోని రాజోలపాడు, కొత్తపాలెం, కే అగ్రహారం గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి స్వామి పెన్షన్ పంపిణీ చేశారు. కే అగ్రహారం గ్రామంలో శివాలయం సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అయినదని అన్నారు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 63.12 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు రూ 2,743 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ హిమ వంశి, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, మండల మురళీమోహన్, సర్పంచ్ చిన్న మస్తాన్, పిల్లి వెంకట్ నారాయణ, పసల రమణయ్య, ఉన్నం శ్రీనివాసరావు, పిల్లి కృష్ణారెడ్డి, అనుమోలు సుధాకర్, కోటిరెడ్డి, చక్రవర్తి , తహసీల్దార్ వి పుల్లారావు, ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మన్నెం మల్లిఖార్జునరావు దాసరి కృష్ణారావు ,టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

**పొన్నలూరు పెన్ పవర్ డిసెంబర్ 31**

మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో ఆత్మ ఒంగోలు సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో బహుళ పంటల సాగు పై రైతులకు శిక్షణా కార్యక్రమం మండలంలోని చౌటపాలెం గ్రామంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు సింగరాయకొండ ఈ.నిర్మల కుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా రైతులు రసాయనిక, పురుగుమందులు తెగులు మందులు వాడకాన్ని తగ్గించి ప్రకృతిలో దొరికే ఆవు మూత్రం,పేడ, పుల్లటి మజ్జిగ, కషాయాలు వీటి ఆధారంగా ఘన జీవామృతం,ద్రవ జీవామృతం రైతులే స్వయంగా తయారు చేసుకొని భూమి యొక్క భూసారని కాపాడుకొని,భూమిలో సేంద్రీయ కర్బనం వృద్ధి చెంది, భూమిలో పోషక విలువలు పెంచుకొని అధికమైన నాణ్యమైన దిగుబడిని పెంపొందించుకొని ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి వి రాము మాట్లాడుతూ పొన్నలూరు మండలంలో మొదటి దశలో ఆరు గ్రామాలు భోగనంపాడు, మేకపాడు, చౌటపాలెం, ముప్పాళ్ళ,రావులకొల్లు, మాలపాడు గ్రామాలలో సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ అధికారిని డి. మందాకిని(ఎఫ్ ఎం టి) ద్రవ జీవామృతం తయారు చేసే విధానాన్ని వాటి ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. ఈ




కార్యక్రమంలో చౌటపాలెం సహాయకురాలు టి సుప్రజ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది (ఐ సి ఆర్ పి )డి. ధనలక్ష్మి,పి కవిత,యు. అనూష ఒంగోలు ఆత్మ ఏటీఎం కేశవరావు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లినగరం హైస్కూల్లో ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు.



**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 31.**

కొమరోలు మండలం అల్లినగరంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం 2025 పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ,2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.ఆ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మామిడి పద్మజ న్యూ ఇయర్ కేక్ కట్ చేసి విద్యార్థుల ఆనందోత్సవాలతో కేరింతల మధ్య ఉపాధ్యాయులకు, సిబ్బందికి, విద్యార్థిని విద్యార్థులకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా హెడ్మాస్టర్ పద్మజకు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో పాఠశాల మరింత అభివృద్ధి చెందాలని, అందరం సుఖసంతోషాలతో జీవిద్దామని, టెన్త్ పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పెట్టాలని హెడ్మాస్టర్ పద్మజ ఆకాంక్షించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు జనార్దన్ రాజు ,పిచ్చయ్య, శివరాం, చంద్రమోహన్ ,హరికుమార్ చౌదరి ,కృష్ణమూర్తి ,ఆదిలక్ష్మి, శ్రీనివాసులు ,బోధ నేతల సిబ్బంది పకీరయ్య, అశ్వినీ దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**ఆ పాఠశాల పూర్వ విద్యార్థి దూదేకుల చిన్న సిద్దయ్య తన తల్లి స్వర్గీయ దస్తగిరమ్మ జ్ఞాపకార్థం టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.**

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 31**

కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సర్వేరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సైనికుడు దూదేకుల చిన్న సిద్దయ్య కొమరోలు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ ను తన మిత్రుని ద్వారా పంపిణీ చేయించారు. ఆర్మీలో పనిచేస్తున్న దూదేకుల చిన్న సిద్దయ్య తాను గతంలో చదువుకున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పై ఉన్న మమకారాన్ని ప్రదర్శిస్తూ ఆ పాఠశాలకు ఎంత విద్యార్థుల కొరకు తన తల్లి స్వర్గీయ దస్తగిరమ్మ జ్ఞాపకార్థం సొంత డబ్బు 15వేల రూపాయలతో స్టడీ మెటీరియల్ కొనుగోలు చేశారు. సదరు స్టడీ మెటీరియల్ను తన మిత్రుడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డి తో ఆ పాఠశాలకు చేర్పించారు .బుధవారం ఆ పాఠశాల నిర్వహించిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఆయన స్టడీ



మెటీరియల్ దాత ఆ పాఠశాల పూర్వ విద్యార్థి దూదేకుల చిన్న సిద్ధయ్యను ఆయన కుటుంబాన్ని ఎంఈఓ వెంకటరత్నం ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు ఉపాధ్యాయులు అభినందించారు. సిద్దయ్య అందజేసిన స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని టెన్త్ పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తర్వులు కావాలని ఆయన ఆకాంక్షించారు .ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కందుకూరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31:**



గత ఏడాది మొత్తం మధుర స్మృతులతో గడిచిపోయింది. బాధలు, ఆనందాలు, కష్టాలు, కన్నీళ్లు... అన్నీ తీపి గుర్తులే. వాటిని కాలం నేర్పిన పాఠాలు, అనుభవాలుగా భావించండి. ఆ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కొత్త ఏడాదిలోకి అడుగుపెడదాం అని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఆశలు, ఆశయాలన్నీ 2026 నూతన సంవత్సరంలో నెరవేరాలని ఆకాంక్షిస్తున్నాను. మీరు చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# బుర్రా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జయప్రదం చేయండి

## మండల కన్వీనర్ ఈదర రమేష్

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31**



మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కందుకూరు మండల కన్వీనర్ ఈదర రమేష్ పిలుపునిచ్చారు. కందుకూరు వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో జనవరి 1 గురువారం ఉదయం 09:00 నుండి ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున కందుకూరు నియోజకవర్గ ప్రజలు, అన్ని మండలాల నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, వైయస్సార్సీపి అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు,వైయస్ఆర్సీపీ నాయకులు అందరూ తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కోరారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

## మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి




**పొదిలి, పెన్ పవర్, డిసెంబర్ 31**

ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగపరుచుకోవాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. బుధవారం నాడు మండలంలోని కుంచేపల్లి, దాసళ్ళ పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి వివరించారు. అలాగే ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అలాగే ఆయా గ్రామాల్లోని రైతులు పండిస్తున్న దానిమ్మ తోటలను మండల ఉద్యానవన శాఖ అధికారి పరిశీలించారు. వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరుకు కొత్త వెలుగులు

**పామూరు రోడ్డులో డివైడర్, సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -2 కోట్లతో పూర్తయిన పనులు**

**మున్సిపాలిటీకి త్వరలో ఎన్నికలు - ఎమ్మెల్యే ఇంటూరి వెల్లడి -32 వార్డులు గెలుచుకుంటామని ధీమా**

**అభివృద్ధి చేశాకే 2029లో ఓట్లు అడుగుతామని స్పష్టం చేసిన ఎమ్మెల్యే**







**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31:**

కందుకూరు మున్సిపాలిటీకి త్వరలో ఎన్నికలు జరుగుతాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పట్టణంలో 32 వార్డులు గెలిచి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి పామూరు రోడ్డు జంక్షన్ వరకు 2 కోట్ల రూపాయలతో చేపట్టిన డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. దీంతో ఒక్కసారిగా సెంట్రల్ లైటింగ్ వెలుగులతో పామూరు రోడ్డు కళకళలాడింది. ప్రజలంతా పెద్ద ఎత్తున చప్పట్లు కొడుతూ, ఈలలు వేస్తూ వెలుగులను స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు కందుకూరుకు వచ్చినప్పుడు 50 కోట్లు ప్రకటించగా, ఇప్పటికే 20 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. మాట తప్పని మడమ తిప్పని నాయకుడని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి, కందుకూరు అభివృద్ధికి 20 కోట్లు ఇస్తామని చెప్పి ఒక పైసా కూడా విదిల్చలేదని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. కందుకూరు అభివృద్ధికి నిజంగా పాటుపడుతున్నది ఎవరో ఇకనైనా ప్రజలు గమనించాలని కోరారు. కందుకూరును మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేవరకు నిరంతరంగా పనిచేస్తూనే ఉంటానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన తర్వాతే 2029 ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడుగుతానని చెప్పారు.

మంత్రి నారా లోకేష్ సహకారంతో కందుకూరు నియోజకవర్గం త్వరలో పారిశ్రామిక కేంద్రంగా మారబోతుందని ఎమ్మెల్యే నాగేశ్వరావు వివరించారు. రామాయపట్నం పోర్టుకు అనుసంధానంగా ఇండోసోల్ పరిశ్రమ ఇప్పటికే పనులు ప్రారంభించగా, లక్ష కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటు కాబోతోందని తెలిపారు. కందుకూరు నియోజకవర్గంను జగన్మోహన్ రెడ్డి దుర్మార్గంగా నెల్లూరు జిల్లాలో కలిపిన సందర్భంగా పెద్ద ఎత్తున ఇక్కడ ప్రజలు ఆందోళనలు పోరాటాలు చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. అయినప్పటికీ జగన్ మనసు కరగలేదని, గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరిగి కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. యువగళం పాదయాత్రలో కూడా లోకేష్ హామీ ఇచ్చిన విషయాన్ని తెలిపారు. కూటమి ప్రభుత్వ సహకారంతో కందుకూరుకు న్యాయం జరిగిందని, ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, డివిజనల్ పోలీస్ అధికారి వి బాలసుబ్రమణ్యం, మున్సిపాలిటీ డి ఈ గణపతి, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర విద్య మరియు మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, నెల్లూరు పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, కాంట్రాక్టర్ గొంది నరసింహారావు, గల్లా శ్రీనివాసరావు, తానికొండ శ్రీను, యడ్లపల్లి సుబ్బారావు, బెజవాడ ప్రసాద్, రావూరి రామకోటయ్య, చుండూరి శ్రీను,షేక్ రఫీ, మేడ మల్లికార్జున,కల్లూరి శైలజ అన్ని వార్డు అధ్యక్షులు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి**

**కందుకూరు పెన్ పవర్ డిసెంబర్ 31**



కందుకూరు నియోజకవర్గ ప్రజలకు మాజీమంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 లో ప్రతి పనికి విజయం కలగాలి అని, గతం పాఠం నేర్పింది,వర్తమానం బలం ఇచ్చింది 2026 భవిష్యత్తు విజయానికి బాట వేసే సంవత్సరం కావాలి అని అన్నారు. కొత్త సంవత్సరం అంటే కొత్త క్యాలెండర్ కాదు,కొత్త ఆలోచనలు, కొత్త ఆశలు, కొత్త జీవితం,2026 లో ప్రతి ఉదయం ఆశతో మొదలై, ప్రతి రోజు విజయంతో ముగియాలి అని అన్నారు. 2026 విజయం వైపు కొత్త అడుగు వెయ్యాలని ఈ నూతన సంవత్సరమైన 2026 మీకు ఆరోగ్యం, ఆనందం, సంపద, శాంతి తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అని మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు.

## 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు - మాగుంట



**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 31**

జాతి, మత, కుల, వర్గ విభేదాలకు అతీతంగా ప్రపంచ ప్రజలందరు నూతన సంవత్సర పండుగను జనవరి 1 వ తేదీన ఏంతో ఘనంగా జరుపుకొంటారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరు చైతన్యవంతులై మంచి నిర్ణయాలతో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి కోరారు. ఈ 2026 నూతన సంవత్సర%ళి%లో ప్రకాశం జిల్లా ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, భోగభాగ్యాలు కలగాలని, నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిరి అనాధ వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

**అనాధ వృద్ధులకు అండగా డా. షేక్ మహబూబ్ వలి**




**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ డిసెంబర్ 31**

చలికాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అనాధ వృద్ధుల బాధలను గుర్తించిన ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తన సొంత నిధులతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. తర్లుపాడు మండలంలోని లింగారెడ్డి కాలనీలో గల;;సిరి అనాధ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులందరికీ దుప్పట్లు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరాశ్రయ వృద్ధులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభానితో పాటు స్థానికులు పాల్గొని డాక్టర్ మహబూబ్ వలి సేవలను అభినందించారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**పీసీపల్లి,పెన్ పవర్ డిసెంబర్ 31**



కనిగిరి నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ కు పీసీపల్లి మండల వైసీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ వైసీపీ పార్టీ యువ నాయకులు బద్దెల లక్షణ్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరం లో ఎన్నో ఆశలు, ఆశయాలతో మండల ప్రజల కలలన్నిటిని సాకారం చేయాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆనందం, విజయం, శాంతి మరియు కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, కొత్త ఏడాదిలో అద్భుతమైన జ్ఞాపకాలు సృష్టించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు

**పీసీపల్లి, పెన్ పవర్ డిసెంబర్ 31**



2026వ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని యువత ఉజ్వల భవిష్యత్తుకు మరియు నూతన లక్ష్యాలను సాధించడానికి నూతన సంవత్సరం ప్రేరణని ఇవ్వాలని ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్ మండలం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధన లక్ష్యంగా కృషి చేద్దాం.

**బాల్య వివాహాలను నిరోధించాలని కోరుతూ ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత కుమారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ.**

**ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించిన ఎంపీపీ అమూల్య.**

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 31.**

బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించి బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా కృషి చేద్దామని కొమరోలు ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ను సాధించేందుకు వందరోజుల ప్రణాళిక అమలులో భాగంగా బుధవారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి ఐసీడీఎస్ సూపర్వైజర్ వసంత కుమార్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. ఆ కార్యక్రమానికి ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీడీవో సత్యం ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎంపీపీ అమూల్య జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అంగన్వాడి కార్యకర్తలు ప్రజలను చైతన్యపరిచి, బాల్య వివాహాల నిరోధానికి, బాల్య వివాహాల వలన బాలికలకు ఎదురు అయ్యే కష్టనష్టాలను ,ఇబ్బందులను, అనారోగ్య పరిస్థితులను ప్రజలకు వివరించాలని ఆమె కోరారు. అంగన్వాడీ కార్యకర్తల ర్యాలీ నాలుగు రోడ్ల కోడలి వరకు సాగింది. అక్కడ మానవహారం గా ఏర్పడి అంగన్వాడీ కార్యకర్తలు బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా నినాదాలు చేసి ప్రజలను చైతన్యపరిచారు. బాల్య వివాహాల నిరోధానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు ,అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి విజ్ఞప్తి చేశారు.




## జాతీయ టైక్వాండో పోటీలలో గుడ్లూరు హైస్కూలు విద్యార్థి ఉత్తమ ప్రదర్శన



**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబర్ 31:**

జాతీయ టైక్వాండో పోటీలలో గుడ్లూరు హైస్కూలుకు చెందిన విద్యార్థి అక్కిలిగుంట అభిషేక్ జగన్ ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ నెల 29వ తేదీన విజయవాడలో జరిగిన జాతీయ టైక్వాండో పోటీలలో అండర్-17 విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడ్లూరు నందు 9వ తరగతి చదువుతున్న అక్కిలగుంట అభిషేక్ జగన్ అను విద్యార్థి ఆంధ్రప్రదేశ్ తరుపున జట్టు విభాగంలో సిల్వర్ మెడల్ మరియు వ్యక్తిగత విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారని ప్రధానోపాధ్యాయులు పి.వి.రామ్మోహన్ బుధవారం తెలిపారు. గతంలో కూడా ఈ విద్యార్థి వివిధ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పథకాలు సాధించాడని ఆయన అన్నారు. జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వి .రామ్మోహన్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని మరియు తల్లిదండ్రులను అభినందించారు. ప్రోత్సహించిన తండ్రి ప్రేమయ్యను, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మాల్యాద్రిని ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ విద్యార్థి మునుముందు మరిన్ని పోటీలలో పాల్గొని విజయం సాధించి పాఠశాలకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని, అతని భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని వారు ఆకాంక్షించారు.

**బొల్లోరా వాహనాన్ని గుర్తు తెలీని వాహనం ఢీ**

## బొల్లారోలో మంటలుడ్రైవర్ సజీవదహనం

**గిద్దలూరు పెన్ వర్ డిశంబర్ 31**


ఒంగోలు -గిద్దలూరు జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి 4-30 గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గుర్తు తెలీని వాహనం బొల్లోరా ను ఢీ తగలటం తో బొల్లోరా వాహనంలో మంటలు చెలరేగి మంటల్లో బొల్లోరా డ్రైవర్ సజీవదహనం అయ్యారు. వివరాల్లోకి వెళితే రాచర్ల మండలం రంగారెడ్డి పల్లె సమీపంలో జీడిపప్పు లోడు తో వస్తున్న బొల్లారో ను గుర్తుతెలియని వాహనం ఢీ తగలడంతో బొల్లారోలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి, ఈమంట ల్లో బొల్లోరా డ్రైవర్ మంటల్లో చిక్కుకొని అక్కడికి అక్కడే మృతి చెందాడు,ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. తనీ నుండి అనంతపురం కు బొల్లోరా లో జీడిపప్పు లోడు వేసుకొని వస్తున్న



ఆటోను రాచర్ల మండలం రంగారెడ్డి పల్లె సమీపంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొన డంతో బొల్లోరా లో మంటలు చెలరేగి అందులో డ్రైవ్ చేస్తున్న డ్రైవర్ ఎర్రి స్వామి (50) మంటల్లోకాలి అక్కడి కక్కడ మృతి చెందాడు బొల్లారోలో పక్కన ఉన్న ఓనర్ కందిపల్లి జయరామిరెడ్డి (35) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి , దాంతో జయరామిరెడ్డిని 108 అంబులెన్స్ లో గిద్దలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి బొల్లారా వాహనంలో మంటల నుఅదుపులోకి తెచ్చారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని


**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 31**



కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరంలో ఎన్నో ఆశలు, ఆశయాలతో నియోజకవర్గంలోని ప్రజల కలలన్నిటిని సాకారం చేయాలని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆనందం, విజయం, శాంతి, కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, కొత్త ఏడాదిలో అద్భుతమైన జ్ఞాపకాలు సృష్టించుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు - మండవ

**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు డిసెంబర్ 31**



ప్రపంచ ప్రజలందరూ జాతి, మత, కుల, వర్గ విభేదాలకు అతీతంగా నూతన సంవత్సరం ఆరంభం జనవరి 1 ని పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకుంటారని ప్రముఖ వ్యాపారవేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జనవరి 1 వ తేదీన ఏంతో ఘనంగా ఈ వేడుకను ఘనంగా నిర్వహించుకుంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ నూతన సంవత్సరాన్ని ఆరంభిస్తారని తెలిపారు. 2026 నూతన సంవత్సరంలో ప్రజలందరూ చైతన్యవంతులై మంచి నిర్ణయాలతో వృత్తిపరంగా, వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మురళీకృష్ణ ఆకాంక్షించారు. ఈ 2026 నూతన సంవత్సర%ళి%లో ప్రకాశం జిల్లా ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, భోగభాగ్యాలు కలగాలని, నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ.. మండవ మురళీకృష్ణ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31**

2026 నూతన సంవత్సర పెన్ పవర్ క్యాలెండర్ ను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్ పవర్ పత్రిక అనతి కాలంలోనే అగ్ర పత్రికలకు దీటుగా వార్తలను పాఠకులకు అందజేస్తూ విశేష ఆదరణ పొందింది అన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ పెన్ పవర్ తన పవర్ చూపిస్తుందని అన్నారు. 2026 నూతన సంవత్సరంలో పెన్ పవర్ పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని యాజమాన్యం కు, పత్రిక సోదరులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెన్ పవర్ ప్రకాశం, నెల్లూరు జిల్లాల బ్యూరో ఇంచార్జ్ నవులూరి సుధీర్, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, అల్లం వెంకటేశ్వర్లు, యడ్లపల్లి సుబ్బారావు, నవులూరి రాజా రమేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, రావూరి రామకోటయ్య, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను, పులి నాగరాజు తదితరులు ఉన్నారు.

## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని దర్శించుకున్న ఒంగోలు ఎంపీ.. ఎమ్మెల్యే



**కార్పొరేషన్ పెన్ పవర్ , ఒంగోలు డిసెంబర్ 31**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా బుధవారం ఉదయం తిరుమల లోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు వేరువేరుగా కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోటపాటి సందీప్ రెడ్డి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 31**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ లకు, వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్సిపి నాయకులు కోటపాటి సందీప్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలు ప్రజలందరూ శాంతియుతంగా, సుఖ సంతోషాలతో ఆనందముగా జరుపుకోవాలని కోరారు. 2026సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆనందం, విజయం తీసుకురావాలని అయన ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కనిగిరి ఆర్సీఇంచార్జీ, పెన్ పవర్ , డిసెంబర్ 31**



2026 నూతన సంవత్సరంలో పామూరు మండల ప్రజలందరికీ శుభం జరగాలని, ప్రజలందరూ కుటుంబాలతో, సన్నిహితులతో సంతోషంగా నూతన; సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పామూరు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి తెలిపారు. రాబోయే నూ తన సంవత్సరంలో అనుకున్న విజయాలు మీ సొంతం కావాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలుపుతున్నట్లు గంగసాని హుస్సేన్ రెడ్డి తెలిపారు.

## నియోజకవర్గ ప్రజలకు సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బద్దెల

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 31**



కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ లకు, వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు బద్దెల రత్నా రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలు ప్రజలందరూ శాంతియుతంగా, సుఖ సంతోషాలతో ఆనందముగా జరుపుకోవాలని కోరారు. 2026సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆనందం, విజయం తీసుకురావాలని అయన ఆకాంక్షించారు.

## బీద రవిచంద్రకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్,డిసెంబర్ 31**

తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన బీద రవిచంద్ర ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా, రవిచంద్ర ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ని కూడా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీహర్షిణి లో ఘనంగా జరిగిన నూతన సంవత్సర మరియు వీడ్కోలు వేడుకలు




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు డిసెంబర్ 31**

శ్రీహర్షిణి విద్యాసంస్థలు వారి జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం నాడు 2026 సం నికి స్వాగత వేడుకలు, ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు తమ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ 2003లో అతి తక్కువ మంది విద్యార్థులతో ప్రారంభించి నేడు జిల్లాలో 10000 మందికి పైగా విద్యార్థులకు విద్యను అందిస్తూ అగ్రగామి విద్యాసంస్థగా వెలుగు అందుతుంది అంటే కారణం మా పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు మా ఉపాధ్యాయుల కృషి అని చెప్పారు. ఇంటర్ లో సామాన్య విద్యార్థులతో 991/ 1000 మార్కులతో జిల్లా మొదటి స్థానాన్ని, అదేవిధంగా ఐఐటీ , ఎంసెట్ లో ప్రతి సంవత్సరం విద్యార్థులకు ర్యాంకులు వచ్చే విధంగా కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు . డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం వేలాది మంది కి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మొట్టమొదటిసారిగా మహిళా ఇంజనీరింగ్ కళాశాలను 100% ప్లేస్మెంట్స్ లక్ష్యంగా స్థాపించడం జరిగిందని తెలియజేశారు. తదుపరి గత సంవత్సరం ఇంటర్మీడియట్, జేఈఈ, ఎంసెట్ , ఐఐటి లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, గోరంట్ల హర్షిణీ కళాశాల డీన్ దాది ఆంజనేయులు , రవిచంద్ర , నారాయణ, ప్రిన్సిపాల్ రమేష్ ఏడుకొండలు , లక్ష్మి రెడ్డి, అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## నూతన సంవత్సరం సరికొత్త వెలుగులు నింపాలి

**:టిడిపి నాయకుడు ఇంటూరి రాజేష్**

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 31**



నూతన సంవత్సరం 2026 ప్రతి ఒక్కరి జీవితంలో సరికొత్త వెలుగులు నింపాలని టిడిపి నాయకుడు ఇంటూరి రాజేష్ ఆకాంక్షించారు. గురువారం ఆంగ్ల సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆయన 2026- ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గతేడాది చేదు జ్ఞాపకాలు తొలగి ఓపోయి ఈ నూతన సంవత్సరం కొత్త విజయాలను అందించాలన్నారు. భగవంతుడి నిండు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, గత విషయాల గురించి చింతించకుండా నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని రాజేష్ చెప్పారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**పెద్ద దోర్నాల పెన్ పవర్ , డిసెంబర్ 31**



2026 నూతన సంవత్సరంలో పెద్ద దోర్నాల మండల ప్రజలందరికీ శుభం జరగాలని, ప్రజలందరూ ;కుటుంబాలతో, సన్నిహితులతో సంతోషంగా నూతన; సంవత్సర వేడుకలు జరుపుకోవాలని వైసీపీ పార్టీ అధ్యక్షులు గంట వెంకటరమణారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే నూతన సంవత్సరంలో అనుకున్న విజయాలు మీ సొంతం కావాలని ఆకాంక్షిస్తూ నూతన; సంవత్సర శుభాకాంక్షలు. తెలుపుతున్నట్లు గంటా వెంకటరమణారెడ్డి తెలిపారు.

# కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు -బుర్ర మధుసూదన్ యాదవ్





**కందుకూరు పెన్ పవర్ డిసెంబర్ 31**

నూతన సంవత్సర వేడుకలకు హాజరయ్యే వైకాపా కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని మాజీ శాసనసభ్యులు కందుకూరు వైకాపా ఇంచార్జ్ యాదవ్ అన్నారు. బుధవారం వైకాపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల కోసం ముస్తాబు అవుతున్న వైకాపా కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం నాయకులకు కొనసూచనలు సలహాలు ఇచ్చారు. బుర్ర గంట వైకాపా నాయకులు తోకల కొండయ్య, గంగిరెడ్డి, బిల్లా రమణయ్య, ఉప్పుటూరి నాగేశ్వరరావు, తల్లపనేని గోపి, రావులకొల్లు బ్రహ్మానందం, ముప్పవరపు కిషోర్, సంగా ప్రసాద్, బద్దపూడి జయరావు తదితరులు ఉన్నారు.

## మార్కాపురం జిల్లా ఏర్పాటు సంతోషకరం -బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ డిశంబర్ 31**

యన్ డి ఎ కూటమి ఎన్నికల హామీ ప్రకారం నూతన జిల్లా ల ఏర్పాటు లో భాగంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మార్కాపురం జిల్లా ప్రకటించడం హర్షణీయం అని అంతే కాకుండా వెనుకబడిన పశ్చిమ ప్రకాశము ప్రాంత ప్రజలు సంతోషము వ్యక్తము చేస్తున్నారన్నారు ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు ,జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాస రెడ్డి,సీనియర్ నాయకులు శాసనాల సరోజినీ, గిద్దలూరు బిజెపినాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మార్కాపురం అసెంబ్లీ ఇంచార్జి పి వి కృష్ణా రావు మీడియా కు తెలియ జేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ తంగిరాల అశోక్ రెడ్డి, అధ్యక్షులు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,మాజీ ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,మాజీ జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు,బెల్లం కొండ విజయ లక్ష్మీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ఆర్యవైశ్యులు క్షీరాభిషేకం




**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ డిసెంబర్ 31**

ఒంగోలు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పబ్బిశెట్టి భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మస్థలం పెనుగొండ గ్రామానికి వాసవి పెనుగొండ గ్రామంగా ప్రకటించిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ఒంగోలు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వరరావు, జిల్లా వాణిజ్యభాగం అధ్యక్షులు కొప్పురావూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల శ్రీనివాసులు, రాష్ట్ర సేవాధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, తాత ప్రసాద్, కొల్లిపల్లి సురేష్, మిరియాల కృష్ణమూర్తి, చీదెండ్ల ఉమామహేశ్వరరావు, వేముల తిరుమల, శిఖాకొల్లి సత్యనారాయణ, పబ్బిశెట్టి సురేష్, కొప్పురావూరి హరి, నల్లమల్లి శేషు, శిఖాకొల్లి శివప్రసాద్, లహరి ప్రసాద్, సుంకు రఘు, తూము రాజేష్, బచ్చు సురేష్, గ్రంధి పార్ధు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు ఆత్మీయ వీడ్కోలు


**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 31**

పోలీసు శాఖలో విశేష సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన పిసి పల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ యం.రామచంద్రారెడ్డి బుధవారం ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు జిల్లా పోలీస్ కార్యాలయంలో శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటి నుండి నేటి వరకు ప్రజలకు సేవ చేస్తూ ఉద్యోగ విరమణ పొందడం అదృష్టమన్నారు. సకాలంలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేటట్లు అన్ని చర్యలు తీసుకుంటామని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. భవిష్యత్తులో ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎఆర్ఎస్సై తిరుపతి స్వామి, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## స్మార్ట్ జెన్ గ్లోబల్ పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**సింగరాయకొండ పెన్ పవర్, డిసెంబర్ 31:**

స్థానిక స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ నందు డిసెంబర్ 31న జరిగిన నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదకనాలంకరించిన పాఠశాల కరెస్పాండెంట్ డా. గీతా రాణి మాట్లాడుతూ నూతన సంవత్సర ప్రారంభం కొత్త కొత్త సవాళ్లను ఆశ అవకాశాలను మీ భవిష్యత్తు కోసం స్ఫూర్తిదాయకమైన లక్ష్యాలను విజయాలుగా మలుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com